శ్రీయుత ఆంజనేయ వరప్రసాద శర్మ నామధేయుడు ఒక డాక్టరు. వాడిని మేమంతా "అంజి' అని పిలుస్తూంటాం. వాడి ఆత్మీయులం కావడం వల్ల సార్థక నామధేయుడు అంజి.

అమ్మా నాన్నకు ఏకైక పుత్రుడవటం వల్ల మెడిసిన్ చదివించాలనుకున్నారు. తల్లి లేని పిల్లవాణ్ణి పెంచి పెద్దచేసిన నాన్న చనిపోయే రోజుల్లో వాడిచేత "మమ" అన్పించి : (అంటే డాక్టర్ కోర్సులో చేర్పించి) మరీ కన్ను మూశారు.

పితృవాక్య పరిపాలనా దురంధరుడైన అంజి కంకణం కట్టుకుని చేరాడు మెడిసిన్లో. అసలుచిన్ననాటి నుంచి డాక్టరీవృత్తిలో యెంతో హాయి, స్వేచ్ఛ వుందనుకునేవాడు.

అంజి అంతరాంతరాల్లో ముఖ్యోద్దేశ్య మేమంటే డాక్టర్ కోర్సులో చేరితే తరచు ఆడ పిల్లలతో పరిచయం వుంటుందని. తద్వారా నర్సులు, డాక్టర్ హడావిడిగా పలకరిస్తూ వుంటుంటే అనిర్వచనీయమైన ఆనందం పొందవచ్చునీ ఆశపడ్డాడు. పైగా వాడో పెద్ద ప్రేమపిపాసి, దానికితోడు కో-ఎడ్యుకేషన్లో వుండే బోలెడు ఆనందాన్ని జావుకుతినచ్చుని అభిప్రాయ పడినమాట వాస్తవం.

మెడిసిన్లో చేరబోయే ముందు అంజిలో విచిత్రమైన కోర్కెలు, వింత వింత వూహలు హృదయంలో గూడుకట్టుకున్నాయి. కేవలం ఆడవాళ్ళ పరిచయభాగ్యం కోసమే మెడిసిన్లో చేరాడనుకున్నారు చాలామంది.

అతని మొదటి కోరిక ఏ టి. బి. రోగంతో నైనా ఆస్పత్రిలో ఓ సంవత్సరంపాటు గడపా లనీ, లేదా మతిస్థిరం తప్పి ఏ పిచ్చాసుపత్రిలో నైనా పదేళ్ళపాటు కాపురం చేయాలనీ కోరు కునే వాడు. అలా అనుకోవటంలో ముఖ్యోద్దేశ మేమిటంటే వ్యాధిగ్రస్తుడై మంచాన పడిఆస్పత్రి పాలైతే అందమైన లేడీ డాక్టర్సు, యెందరో నర్సులు,తన చుట్టూ వుంటారని-పది నిమిషాల కోమారు పలుకరిస్తుంటే తద్వారా తృప్తిపడ వచ్చుననీ అనుకునేవాడు.

అతను చూచిన చాలా సినీమాల్లో, చదివిన కథల్లో నర్సులు, డాక్టర్లు పేషెంటును పది కళ్ళతో కనిపెట్టుకుని వుంటూ పట్టుమని పది నిముషాలైనా వ్యవధి లేకుండానే రోగిని అమాంతం నర్సుగాని, లేదా డాక్టరుగాని ప్రేమించటం వాడి కళ్ళబడ్డది.

అలాంటి కలలు కనే అంజి మెడిసిన్లో చేరాడు. హమ్మయ్యా అనుకుని గట్టిగా గాలి పీల్చుకో నారంభించాడు. ఇంటిప్రక్క పిన్నిగా రమ్మాయి వైదేహి అంజి అందం చూచి ప్రేమించమని వెంటబడితే "పో బాల పొమ్మి కన్" అనేసి పోజు పెట్టేవాడు. అలాంటి హీరో మేనగోడలు సరళ మెడిసిన్ చదువు తోందని తెలిసి ప్రేమకోసం అర్థిస్తూ వెంట బడ నారంభించాడు.

ఐస్ప్రూట్ లాగ సన్నగ, ఎర్రగ, నాజూగ్గ వుండే సరళ ఈ లోకస్వామిని చూచి నీకు ప్రేమేమిటి మామయ్యా అనేసి తాటాకులు కట్టింది. రెండో పక్షంగా మెడిసిన్లో చేరితేగాని ప్రేమించననటంతో ఎగిరి గంతేశాడు.

ఖర్మ! తీరా చేరాక ప్రేమ వ్యవహారానికి సున్నా చుట్టింది చాలక "మొన్న మాలతితో ప్రాక్టికల్సు క్లాసులో జోక్ చేశావు. నిన్న డిసెక్షన్ అవర్లో నళినితో నవ్వుతూ మాట్లా డావు. అలాంటి ఛీప్ లవ్ నాకు అక్ఖర్లేద"ంటూ గేలిచేయ నారంభించింది సరళ.

తీరా మెడిసిన్లో చేరాక అంజి అనుకున్న దంతా తారుమారైంది. ఎవరిని ఎట్లా అర్థం చేసుకోవాలో తెలీ లేదు. ప్రతి వాళ్ళూ సోషల్గా, చనువుగా వుంటూ వచ్చారు. ఎవరిది అసలు ప్రేమో, ఎవరిది నకలు ప్రేమో అర్థంగాని అంజి తికమక పడసాగాడు.

'అహర్నిశం ప్రేమా మహే' అంటూ కాలికి బలపాలు కట్టుకుని ఆడపిల్లలవెంట తిరగటం, వారితో కాలక్షేపం చేయటం చివరకు ఓ 'హాబీ'గా తయారై కూర్చుంది!

కాలేజీ నుండి అంజి బైటపడగానే - పార్ల మెంటులోంచి బైట కొచ్చిన ప్రధానమంత్రి చుట్టూ పత్రికా విలేఖర్లు మూగినట్టు, అంజి చుట్టూ పదిమంది అమ్మాయిలు మూగి, 'సినిమాకు వెళ్దామని' వకరు, 'షాపింగుకు



# ప్రేమజ్వరం

యస్. వివేకానంద

వెళ్దామని' మరొకరు ప్రాణం తీసేవారు. వారి పవిత్రమైన కోరికను మన్నించకపోతే వారి ప్రేమ తనకు ఎక్కడ దూరమవుతుందోనని వెంట బయల్దేరేవాడు.

మెడిసిన్లో చేరబోయే ముందు ఏ ప్రేమ వాసనైతే గుభాళించి అంజి నాసికా పుటాలను అంటి వుందో, తీరా చేరాక లేబొరేటరీల్లో కొట్టే ఆసిడ్ వాసనల్లకు అదే ప్రేమ సౌరభం వికసించినట్లు అనుభవాన్ని పొందేడు.

అబ్బిగాడు - అనగా అంజి సన్నిహితుల్లో ముఖ్యుడు 'ఓరే అంజీ నువ్వెంత అదృష్ట వంతుడివిరా?!' అన్నాడొక రోజున.

"ఎందుకని?-"

---

( 81 వ పేజీ తరువాయి )

లోనే అతను అద్దెకు చేరాడు. అతడు నాతో ఎన్నడూ మాట్లాడాలని ప్రయత్నించ లేదు. నేనూ అతణ్ణి ఆకర్షించాలనుకోలేదు. కాని అతని ఆ లక్ష్యం నాకు అతడిమీద కోపం ఎక్కువ చేసింది" అంది.

"మనం గడిపినరాత్రులు మరచిపోయావా?" అన్నాను కసిగా.

"మాం రాసిన "ఎపిసోడ్" అనే కథ జ్ఞాపకం వుందా మీకు" అంది.

"ఊ" అన్నాను.

'రెండేళ్ళ విరహం తరువాత ఫ్రెడ్ మాన్సన్ ఎందుకట్లా విముఖుడైనాడు తన ప్రేయసిపట్ల?" అంది.

"ఏమో! ఎందుకో? ఐనా కథకూ, నీకూ ఈ విషయానికీ సంబంధం ఏమిటి?" అన్నాను.

"మాం డెపిక్ట్ చేసిన ఆ సైకాలజీ చాలా వాస్తవం. ప్రస్తుతం నేనంతే అనుకుంటాను" అంది.

"ఎందుకీ దొంగ సమర్థనలు? అసలు సంగతి చెప్పు" అన్నాను.

"డాక్టరు చెప్పిన అసలు సంగతి, నాకు మూడో నెల" అంది.

ఇల్లు చేరాం. మాధవమూర్తి కనిపించాడు నా గదిలో. మరో కథ మొదలైంది.

★

"తరతరాలుగా తిన్నా తరగిపోని ఆస్తి మీ నాన్న నీకిచ్చివెళ్ళాడు. రోజుకో అమ్మాయిని ఎంచక్కా కార్లో కూర్చోబెట్టుకు తిప్పగలవు. అయినా మెడిసిన్లో వుండే డిమాండు మా కెక్కడుందోయి?!"

"ఏడిసినట్టే వుంది. నేను అట్లాగే అనుకునే వాడిని. తర్వాతగాని తెలిసిందిగాదు. దూరపు కొండలు నునుపని."

'అదిగాదురా! నేను చూశు. ఎన్ని రోజులుగా తపిస్తున్నాను? మచ్చుకో అమ్మాయైనా నన్ను ప్రేమించిందీ?'

'అబ్బా? ఎంత నిరాశ!: అసలు మనం కావాలనుకుంటే ఛస్తే ఏ అమ్మాయీ ప్రేమించదు: సరికదా పేద్దపోజు పెట్టేస్తుంది. అందుకని ..'

"ఆ(... అందుకని, ఆ చిట్కా ఏమిటో నాకూ చెప్పరా బ్రదర్ !—"

"చూడు అబ్బిగా! ప్రేమించేందుకు కొన్ని అర్హతలు కావాలి. అంటే మాంచి అప్టుడేట్ మోడల్కారు, జేబునిండా మందుగుండు సామాను వగైరా వుండాలి !—"

"ఓస్, అంతేగదా! అవన్నీ నాకున్న క్వాలిఫికేషన్సే!— మరి నా ఖర్మ మిట్లా కాలిందే?!—"

"అంతటితో సరిపోదు, మాట చమత్కారం- మరికొందరికి అందంప్రాధాన్యం. కొంతమంది కవిత్వంవ్రాసే వాళ్ళను ప్రేమిస్తారు. కాబట్టి నేచెప్పిన వాటిల్లో ఏక్వాలిఫికేషన్లు నీకున్నాయో ఆలోచించుకో!"

'నాకున్నదల్లా సహృదయం'

బోడిహృదయం ఎవడిక్కావాలోయ్, అది అందరి దగ్గరా వుంది. ఎవరి దగ్గరాలేని దేదైనా నీ వద్దవుంటే చెప్పు!"

"ఓ విషయం అడుగుతాను. మీ డాక్టర్లకు కోపం రాదుగదా?!—"

"అడగవోయ్. కోప తాపాలను చంపుకుని పేషన్సు పెంచుకున్నవాడే డాక్టరు."

"అసలదే మీ దగ్గరలేదు. పైగా మీ డాక్టర్లకున్నంత పీటు, నిక్కు మరెవ్వరికీ వుండదు."

"అదా! చూశు. అసలు మెడిసిన్ అనే

మాటలోనే వుంది అంత అహంభావం. ఇక మిగతావి వ్యక్తిగతమైన వివరాలు" అన్నాడు అంజి.

ఆ విధంగా బాతాఖానీలో పడిన అంజి, అబ్బిగాడు ఓ గంటసేపు చర్చించుకుని ఆ నాటి కొలువు చాలించారు.

ఇంతకూ అసలు కథలో కొద్దాం—

మెడిసిన్ పూర్తిచేసి ప్రాక్టీస్ పెట్టినా సరళ మాత్రం అంజిని ప్రేమించి పెళ్ళి చేసుకొనేందుకు సుతరాము ఇష్టపడలేదు. ఏ ఆశతోనైతే మెడిసిన్లో చేరి ప్రేమ - ప్రేమ అంటూ కలవరించి నిత్యం సరళవెంట తిరుగుతూ అర్థించాడో ఆ సరళే తనను కాదన్నందుకు ఎంతో నిరుత్సాహ పడ్డాడు అంజి.

ఓ రోజున సూటిగా అడిగేశాడు "నా ప్రేమ వ్యవహారం ఏం చేశావు" అని. సమాధానంగా నవ్వేసి వూరుకుంది సరళ. తరువాత నాలుగు రోజులుగా సరళ తనకు కన్పించలేదు, అంజికి పిచ్చెత్తినట్లయింది. వెళ్ళి చూసివద్దామనుకుంటే పేషెంట్ల హడావుడితో తీరిక చిక్కిందిగాదు.

ఉదయం ఎనిమిది గంటల సమయం. అంజి డిస్పెన్సరీకివెళ్లబోయే ప్రయత్నంలో వున్నాడు. పదేళ్ల కుర్రాడు పరుగెత్తుకుంటూ వచ్చి "సార్! అంజి డాక్టరుగారు మీరేనా?" అడిగాడు.

'అవును. ఏం గావాలి?'

'మరే ఈ చీటీ మీ కిమ్మన్నారు.' అనేసి ఓలెటరు చేతి కిచ్చాడు. వుత్తరాన్ని సాంతం చదివిన అంజి సరంజామా వెంటేసుకుని కార్లో కుర్రాడితోసహా బయల్దేరాడు.

కారు ఓబంగళాముందు ఆగింది. వాకిట్లోనే ఎదురైన జానికమ్మ 'ఏరా అంజి! బొత్తిగా యింటివైపే రావటంలేదు.' అంది?'

"మరేం లేదక్కా, తీరుబడిలేదు."

"అవున్లేరా. అదే నీ సొంత అక్కయ్యనే అయితే రాకుండా వుండ గలిగే వాడివా? పోనీ సరళ కోసమైనా రావచ్చుగా!—"

అక్కయ్య మాటల్లో శ్లేషార్థాన్ని అవగాహనం చేసుకున్న అంజి "సరళ ఏది? ఇంట్లోలేదా?-" అడిగాడు.

"లేకేం. నాలుగు రోజులునుంచి లేవటం లేదు. జ్వరం కూడా వస్తోంది. ఇన్నాళ్ళూ స్వంత వైద్యమే చేసుకుంది ఇవాళ నీ కోసం కబురంపమంది!'

సరళ గదిలో కొచ్చిన అంజి పక్కనేవున్న కుర్చీలో కూర్చున్నాడు. ఏదో పేపరు చదువుకుంటోంది సరళ.

'ఏం సరళా, పడుకున్నావేం? -'

"అమ్మ చెప్పలేదా మామయ్యా?"

"లేదే. ఏం వంట్లో బాగోలేదా?" తెలీనట్టు అడుగుతూ పల్సు చూడ నారంభించేడు.

"ఇది ఎన్నాళ్ళనుం చేమిటి?"

"మొదట మామూలు జ్వరమేమో అనుకున్నాను. కానీ ఈ రోజు నా కెందుకో భయం వేసింది. అందుకే నీ కోసం కబురంపాను" కళ్ళల్లోకి అదోలా చూస్తూ అంది.

"పోన్లే, ఇప్పటికైనా గుర్తుకొచ్చి కావల్సి వచ్చాను" నిష్ఠూరంగా అన్నాడు.

"మామయ్యా! ఇంతకూ జ్వరం ఏమిటంటావ్?-"

ఓ క్షణం సేపు ఆలోచించి "నాకూ అదే అర్థంకాకుండా వుంది. అయినా ఏం భయం లేదు, మరి ఫీజు ఏమాత్రం ఇచ్చుకోగలవేం?-"

"జ్వరం తగ్గనీ, తర్వాత ఫీజు!"

"ఆ పప్పు లేం వుడకవ్. ప్రేమ జ్వరం ఫీజు ముందు ఇవ్వందే తగ్గదు. ఇప్పటికైనా నన్ను ప్రేమించేందుకు ఒప్పుకుని నీ హృదయం నాకు ఫీజుగా ఇస్తే, నీ జ్వరం ఇట్టే నయం చేస్తాను-నా ధ్యేయం నీకు తెల్సుగా?!-"

"అహర్నిశం ప్రేమా మహే! అంతేగా?!-"

అంజి కళ్ళల్లోకి సరళ ప్రేమతో చూడ్డం ఇదే మొదటి సారి!

★